# మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం


జగ్గయ్యపేటలో ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న విప్ ఉదయభాను


నందిగామలో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

విప్ ఉదయబాను

జగ్గయ్యపేట: మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని షేర్‌మహ్మద్‌పేట అడ్డరోడ్డు వద్దనున్న బీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని డ్వాక్రా మహిళలకు నాలుగోవిడతగా మంజూరైన రూ.13.20 కోట్ల ఆసరా చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతిమహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. 2014లో జరిగిన ఎన్నికలలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు, డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డ్వాక్రా రుణ బకాయిలు రూ.25వేల కోట్లను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు విడతల్లో ఆమొత్తాన్ని డ్వాక్రా మహిళలకు అందజేసిందని వివరించారు. గడిచిన నాలుగున్నరేళ్లలో ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి ఎనిమిది లక్షల వరకు లబ్ధి చేకూరిందని తెలిపారు. టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకోవడం వృథా ప్రయాస అని, ఆ పార్టీలు కుక్కలు చింపిన విస్తరిలా మారుతాయని విమర్శించారు.

## పాలనలో మహిళలకు భాగస్వామ్యం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ప్రతి సంక్షేమ పథకంతోపాటు నామినేటెడ్ పదవుల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. నందిగామ పట్టణ సమీపంలోని ఆర్ఎస్ గార్డెన్స్‌లో మండల డ్వాక్రా సంఘ సభ్యులకు, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పట్టణంలోని డ్వాక్రా సంఘ సభ్యులకు వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ముందుగా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభాలు తలెత్తినా వెన్ను చూపకుండా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నందిగామ మండలంలోని 9,964మంది, పట్టణంలోని 7,138 డ్వాక్రా మహిళలకు కలిపి రూ.8.44 కోట్లు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీలు ఆకుల హనుమంతరావు, అన్నం పిచ్చయ్య, మాజీ ఎంపీపీ ఆరిగెల సుందరమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు మంచాల చంద్రశేఖర్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పలువురు నాయకులు, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


పేట సభకు హాజరైన డ్వాక్రా మహిళలు, ప్రజలు


సీఎం జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారు తప్ప మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలను ప్రజలు నమ్మరని గుర్తు చేశారు. అనంతరం యానిమేటర్‌లను విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు సామినేని విమలాభాను, పేట, పెనుగంచిప్రోలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు దారావత్ శ్యామల, కాకాని పద్మ, పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, కేడీసీసీ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సర్పంచులు వేల్పుల పద్మకుమారి, పానుగంటి త్రివేణి, మాజీ సర్పంచి సంపత విజిత, ఏపీఎం వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

### నందిగామ కమిషనర్‌గా హేమమాలిని



నందిగామ: పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా హేమమాలిని రానున్నారు. ఇప్పటి వరకు నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన డాక్టర్ జయరాం, నంద్యాల జిల్లా డోన్‌కు బదిలీకాగా, ఆయన స్థానంలో మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న హేమమాలిని నియమితులయ్యారు.

### నందిగామ తహసీల్దార్‌గా రాగూర్



నందిగామ: మండల తహసీల్దార్‌గా జి.ఆర్ రాగూర్ రానున్నారు. నందిగామ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నరసింహారావు కాకినాడ జిల్లా పత్తిపాడుకు బదిలీకాగా, ఆస్థానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం తహసీల్దార్‌గా పనిచేస్తున్న రాగూర్ నియమితులయ్యారు.

### వీరులపాడు తహసీల్దార్‌గా రాజకిషోర్

వీరులపాడు: మండల తహసీల్దార్‌గా రాజకిషోర్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ ఆశయ్య నాయక్ కాకినాడకు బదిలీకాగా, ఆయన స్థానంలో నందిగామ ఆర్డీవో కార్యాలయ ఏవోగా పనిచేస్తున్న రాజకిషోర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

## క్లుప్తంగా

### తిరుపతమ్మ అమ్మవారికి ఘనస్వాగతం

చిల్లకల్లు(జగ్గయ్యపేట):రంగుల మహోత్సవం సందర్భంగా జగ్గయ్యపేటకు బయలుదేరిన తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, సహదేవతల ఎడ్లబండ్లకు శుక్రవారం చిల్లకల్లు వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలతో స్వాగతం పలికారు. దాదాపు ఐదుగంటలపాటు ఎడ్లబండ్ల శోభాయాత్ర జరిగింది. అనంతరం జగ్గయ్యపేటకు తరలివెళ్లాయి. రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికారు.

### జలసంఘ సభ్యులకు శిక్షణ

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జలజీవన్ మిషన్ కార్యక్రమ నిర్వహణపై గ్రామ జలసంఘ సభ్యులకు శుక్రవారం శిక్షణనిచ్చారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ, జిల్లా రిసోర్స్ పర్సన్ నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, ఎంపీడీవో సాయిహర్ష, వైస్ఎంపీపీ గుంటుపల్లి వాసు, ఏఈలు నరసింహారావు, సుందరరామయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు పనుల పరిశీలన

గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు): మండలంలోని గుమ్మడిదూర్రు నుంచి అనిగండ్లపాడు వరకు రూ.1.10కోట్లతో చేపట్టిన తారురోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి శుక్రవారం పరిశీలించారు. వైఎస్సార్ గ్రామీణ హెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. సర్పంచి నక్కా కమల, ఎంపీటీసీ సభ్యురాలు బారు సుధారాణి, కొణకంచి సర్పంచి గోనెల దేవి, అచ్యుతరావు, సుధాకర్ పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీలోకి చేరికలు



జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో మునుపెన్నడూ లేని అభివృద్ధిని చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మెచ్చి ఎంతోమంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. పట్టణంలోని 12వవార్డు విద్యానగర్‌కు చెందిన 10కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరాయి. వీరికి విప్ ఉదయభాను నివాసంలో ఆపార్టీ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో బత్తుల నాంచారి, భవాని, చరణ్, ఉప్పు సత్యనారాయణ, ఎల్లమ్మ, తమ్మిశెట్టి గురుమూర్తి, వేముల దుర్గ, లక్ష్మి తదితరులు ఉన్నారు. మాజీ కౌన్సిలర్ మారిశెట్టి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఉపాధి పనులపై ప్రజావేదిక



పెనుగంచిప్రోలు: పనుల నిర్వహణలో నిధులు దుర్వినియోగం జరిగితే తగిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆ మేరకు నగదు రికవరీ చేస్తామని డ్వామా పీడీ జె.సునీత హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2022–23 సంబంధించి సామాజిక తనిఖీ గ్రామసభల బహిరంగ ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రూ.14కోట్లతో చేపట్టిన 1871 పనుల నివేదికను రిసోర్స్‌పర్సన్లు ప్రజావేదికకు సమర్పించారు. అనంతరం పీడీ సునీతను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ వూట్ల నాగమణి తదితరులు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో సాయిహర్ష, క్లస్టర్ ఏపీడీ విజయలక్ష్మి, పీఆర్ ఏఈ సుందరరామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

### 682 మందికి వైద్యపరీక్షలు

పెద్దాపురం(వీరులపాడు):మండలంలోని పెద్దాపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు గౌతమ్, స్నేహ పాల్గొని 290మందికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, సర్పంచి నిప్పులపల్లి శాంతమ్మ, ఉపసర్పంచి బవిరిశెట్టి లక్ష్మి, ఆవుల ప్రసాద్, కోటేరు సత్యనారాయణరెడ్డి, ఎంపీహెచ్‌వో వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**వత్సవాయి మండలంలో..**

లింగాల(వత్సవాయి): మండలంలోని లింగాల ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కింద శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి హర్షిదాబేగం, సుష్మాప్రియదర్శిని పాల్గొని 212మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ ఉషారాణి, పోచవరం సర్పంచి లేళ్ల హరికృష్ణారెడ్డి, నాయకులు కనక చంద్రరావు, అంబోజీ జీవరత్నం పాల్గొన్నారు.

**పెనుగంచిప్రోలు మండలంలో..**

గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు):మండలంలోని గుమ్మడిదూర్రులో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి పి.ఇందిర పాల్గొని 180 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ వూట్ల నాగమణి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, సర్పంచి నక్కా నమల, కార్యదర్శి సీహెచ్ వీరభద్రరావు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌ను తలదన్నేలా వైద్యసేవలు

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ వేలాది కోట్లతో కార్పొరేట్ వైద్యశాలలను తలదన్నేలా ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేసి పేదలకు అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కొనియాడారు. పేట ప్రభుత్వాస్పత్రిలో రూ.97 లక్షలతో నూతనంగా చేపట్టిన ల్యాబ్, సిమెంట్ రోడ్డు, ప్రధాన ద్వారాలు, క్యాంటిన్ ఆధునికీకరణతోపాటు కోహెన్స్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మార్చురీ, మహిళలు, పురుషుల వార్డుల ఆధునికీకరణ పనులు, నూతన డయాలసిస్ మిషన్‌ను విప్ ఉదయభాను, కోహెన్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విప్ ఉదయభాను మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ తర్వాత డయాలసిస్ సెంటర్, ఆక్సిజన్ ప్లాంట్, 24 గంటలు పనిచేసే బ్లడ్ స్టోరేజ్ యూనిట్, అంబులెన్స్ సదుపాయాలు జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలోనే అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. వైద్యులసంఖ్యను రెండు నుంచి 13మందికి పెంచామని, 30 పడకలను 50పడకలస్థాయికి అప్‌గ్రేడ్ చేశామన్నారు. నాడు–నేడు కింద రూ.3కోట్లతో వైద్యశాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధిలో కోహెన్స్ వారి సహకారం మరువలేనిదంటూ వారికి అభినందనలు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కఠారి హరిబాబు, తుమ్మల నాగమణి, అక్బర్‌ఖాన్, కౌన్సిలర్ రోశయ్య, పార్టీ పట్టణ మహిళా, మైనార్టీ విభాగాల అధ్యక్షులు ముసిని రాజ్యలక్ష్మి, మహిద్దీన్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆళ్ల హరీష్, కోహెన్స్ ప్రతినిధులు మూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


పేట ప్రభుత్వాసుపత్రిలో మాట్లాడుతున్న విప్ ఉదయభాను, పక్కన రాఘవేంద్ర, తన్నీరు


దేచుపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ ఉదయభాను, నాయకులు

**అభివృద్ధి పనుల ప్రారంభం..**

దేచుపాలెం(వత్సవాయి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి సంక్షేమ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. రూ.కోటితో నిర్మించిన దేచుపాలెం–గంగ్రాయి రోడ్డుతోపాటు రూ.72లక్షలతో దేచుపాలెంలో నిర్మించిన గ్రామసచివాలయం, రైతు భరోసాకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, మినరల్ వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామ శివారు నుంచి ర్యాలీగా గ్రామంలోకి చేరుకుని, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విప్ ఉదయభాను మాట్లాడుతూ అర్హత ఉంటే పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. వివక్ష చూపే జన్మభూమి కమిటీలు కాకుండా ఇంటికి సంక్షేమ పథకం అందించే వలంటీర్ వ్యవస్థ కావాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. ఓటు ద్వారా ప్రజలు తమ ఇష్టాన్ని అభిప్రాయాన్ని తెలియపరుస్తారన్నారు. అనంతరం ఆయన పోలంపల్లి గ్రామం నుంచి చిన్నమండవ వరకు ఏర్పాటు చేసిన రహదారితోపాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, సర్పంచులు బొల్లం నారాయణప్రసాద్, మాడుగుల లాజర్, సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కాటేపల్లి రామలక్ష్మి, సామినేని లక్ష్మీనారాయణ, పతకమూడి నాగేశ్వరరావు, పీఆర్ డీఈ కృష్ణకిరణ్, ఏఈ సుందరరామయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నందిగామ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. చందర్లపాడు మండలం ముప్పాళ్లలో రూ.17.5లక్షలతో చేపట్టిన సిమెంట్‌రోడ్డు, చందర్లపాడులో రూ.17.5లక్షలతో సిమెంట్ రోడ్డు, ఎన్ఆర్ఈఎం నిధులు రూ.40లక్షలతో రామన్నపేటలో నిర్మిస్తున్న మార్కెట్ కాంప్లెక్స్, రూ.10 లక్షలతో చేపడుతున్న సిమెంట్ రోడ్డు, నందిగామ మండలంలోని లింగాలపాడులో జెడ్పీ నిధులు రూ.ఐదు లక్షలతో చేపడుతున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ముఖ్యంగా వసతుల కల్పనలో పల్లెలు, పట్టణాలతో పోటీ పడుతున్నాయని వివరించారు. అనంతరం ఆయన చందర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్‌లను ఎమ్మెల్యే జగన్‌మోహనరావు అందజేశారు. ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, కందుల నాగేశ్వరరావు, వెలగపూడి వెంకటేశ్వరరావు, రాయల జానకిరామయ్య, బుగ్గినేని సురేష్, శ్రీను, బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

**అసమానతలు రూపుమాపేలా పాలన...**

పెండ్యాల(కంచికచర్ల): సమాజంలో అసమానతలు రూపుమాపేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందని ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు కొనియాడారు. పెండ్యాలలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాల అమలుతేదీలతో కూడిన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా మన పథకాలకు ఆకర్షితులై ఆరాష్ట్రాల్లో ఈ పథకాల అమలుకు సన్నాహాలు చేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇటువంటి సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్న మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, ఎంపీటీసీ బడే హజరత్, నాయకులు పీర్‌సామ్యా, ఖాజాబాషా, నిషార్‌బాషా, అబ్దుల్‌కరీం పాల్గొన్నారు.

# మంచి చేశాం తప్ప చెడు చేయలేదు

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: నాలుగున్నరేళ్ల పాలనలో ఆర్యవైశ్యులకు మంచి చేశాం తప్ప ఏమాత్రం చెడు చేయలేదని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ కుమార్ పేర్కొన్నారు. స్థానిక క్లాత్ మర్చంట్ హాల్ కల్యాణ మండపంలో గురువారం రాత్రి పట్టణంలోని నందిగామ కన్స్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్(సూపర్‌బజార్) పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌బజార్ కమిటీ చైర్మన్‌గా సముద్రాల మధుబాబు, వైస్‌చైర్మన్‌గా అరవపల్లి త్రినాథ్‌లతోపాటు మరో 10మంది డైరెక్టర్లుగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామలో ఆర్యవైశ్యులకు మూడు దశాబ్దాలుగా దక్కని ప్రాధాన్యం, రాజకీయంగా సముచితస్థానం, గౌరవం కల్పించినది తమ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీనేనన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్‌గా, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి వారి ఆలయ పాలకవర్గ సభ్యులుగా, రామాలయ చైర్మన్‌గా, కౌన్సిలర్లుగా, సూపర్‌బజార్ చైర్మన్‌గా ఎన్నో పదవులను ఆర్యవైశ్యులకు కల్పించినట్లు వివరించారు. వాసవీ భవన్ నిర్మాణాన్ని కొందరు రాజకీయ దురుద్దేశ్యంతో అడ్డుకున్నారన్నారు. వాసవీ భవన్ పనులను వారే పూర్తిచేసినా తాము సహకరిస్తామని, రాజకీయాలు తమలక్ష్యం కాదని ఆర్యవైశ్యులకు మంచిచేయడమే తమ ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలకు సేవ చేయాలనే సమున్నత ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన తన సోదరుడు, ఎమ్మెల్యే జగన్‌మోహనరావుతోపాటు తనపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నో ఆరోపణలుచేసి అందులో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని గుర్తు చేశారు. సూపర్‌బజార్ నూతన పాలకవర్గం చిత్తశుద్ధి పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని అభినందించి ఘనంగా సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, పీఏసీఎస్ చైర్మన్ పాములపాటి రమేష్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, చిరుమామిళ్ల చైతన్యకుమార్, నల్లమల్లి మురళి, దాసు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్, వేదికపై సముద్రాల మధుబాబు, త్రినాథ్ తదితరులు

### సిద్ధం బహిరంగసభకు తరలిరండి

జగ్గయ్యపేట అర్బన్: ఏలూరు జిల్లా దెందులూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నిర్వహించే సిద్ధం భారీ బహిరంగసభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని విప్ సామినేని ఉదయభాను శుక్రవారం పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకే ఈ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలను మట్టికరిపించేందుకు వైఎస్సార్ సీపీ సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

### వత్సవాయి ఎంపీడీవోగా భరత్‌రాజ్



వత్సవాయి: ఎంపీడీవోగా పీసీకేఏ భరత్‌రాజ్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. కోనసీమ జిల్లా ఐ.పోలవరం ఎంపీడీవో పనిచేస్తూ బదిలీపై ఇక్కడి వచ్చిన భరత్‌రాజు, ఇన్‌చార్జీ ఎంపీడీవో ఎం.రమేష్ బాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో భరత్‌రాజుకు ఎంపీపీ కొలుసు రమాదేవి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమిషనర్ జయరాంకు సత్కారం

నందిగామ టౌన్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఎక్కడకు వెళ్లినా ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కమిషనర్ జయరాంను ఎమ్మెల్సీ అరుణకుమార్ శుక్రవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ కమిషనర్ జయరాం సేవలను కొనియాడారు. ఆయన పనితీరు ప్రశంసనీయమంటూ జయరాంను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, చిరుమామిళ్ల చైతన్యకుమార్, మురళి, గద్దె రమేష్, షేక్ యాకుబ్ అలీ, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



### వాహన చోదకులకు అవగాహన

నందిగామ: ప్రతి వాహనచోదకుడు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని ఆర్టీవో ఎం.పద్మావతి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక రవాణాశాఖ అధికారులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనచోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాటించాల్సిన సూచలనపై అవగాహన కల్పించారు. ఎంవీఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.




● రంగుల మండపానికి స్వామివార్లు





రంగుల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలు నుంచి బయలుదేరిన శ్రీగోపయ్య సమేత శ్రీతిరుపతమ్మ అమ్మవారు, సహదేవతల విగ్రహాలు భక్తుల కోలాహలం మధ్య జగ్గయ్యపేటలోని రంగుల మండపానికి చేరుకున్నాయి. పెద్దసంఖ్యలో భక్తులు సందర్శించి పూజలు చేశారు. అంతకుముందు స్వామివార్ల విగ్రహాల ఊరేగింపునకు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, అధికారులు ఎదురేగి స్వాగతం పలికి పూజలు చేశారు. రహదారుల వెంట ప్రజలు బారులు తీరి అమ్మను దర్శించుకున్నారు. –జగ్గయ్యపేట అర్బన్